

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 04 నవంబర్ 2024 | పేజీలు : 04


# టిడిపి కార్యకర్త పై దాడిని తీవ్రంగా పరిగణించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

- గౌతమ్‌ను ఫోన్ ద్వారా పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి

**అనంతపురం, నవంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో**

పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలం మారాలలో వైసీపీ కార్యకర్తల దాడిలో తీవ్రంగా గాయపడి బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స సొందుతున్న గౌతమ్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ఫోన్ ద్వారా పరామర్శించి దైర్యం చెప్పారు. అన్ని విధ్యాలుగా అండగా ఉంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. రౌడీ ఇజం దౌర్జన్యం చేసే వ్యక్తులపై పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరించి కట్టడి చేయాలని సత్యసాయి జిల్లా ఎస్పీ రత్నాను కోరారు. బుక్కపట్నం మండలం మారాల గ్రామంలో వైసీపీ కార్యకర్తల దాడికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఆసుపత్రిలో చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న టిడిపి కార్యకర్త గౌతమ్‌కు అన్ని విధ్యాలుగా అండగా ఉంటామని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డిలు పేర్కొన్నారు. ఈ దాడి ఘటనపై వారు తీవ్రంగా స్పందించారు. దాడి చేసిన ఎలాంటి వారైనా ఉపేక్షించవద్దని పోలీసులకు సూచించారు. దాడికి పాల్పడిన వైసీపీ వర్గీయులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, జిల్లా ఎస్పీని ఎమ్మెల్యే కోరారు. దాడి ఘటనపై ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తీవ్రంగా స్పందించి భవిష్యత్తులో టిడిపి కార్యకర్తలపై నియోజకవర్గంలో ఎలాంటి దాడులు జరగకుండా పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి కక్షాలు లేకుండా శాంతి భద్రతల విషయంలో స్థానిక పోలీసులు కటినంగా ఉండాలని సూచించారు. మారాల్లో జరిగిన దాడి ఘటనపై ఎమ్మెల్యేతోపాటు మాజీ మంత్రి డా. పల్లె రఘునాథరెడ్డి సీరియస్‌గా పరిగణించారు. టిడిపి కార్యకర్త నారాయణస్వామి కుమారుడు, గౌతమ్‌పై దాడికి పాల్పడిన వైసీపీ వర్గీయులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. గౌతమ్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని అధైర్య పడవద్దని బెంగుళూరులో ఉన్న ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఫోన్ ద్వారా పరామర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో దౌర్జన్యం రౌడీ ఇజం చేసే వ్యక్తులపై పోలీసులు కొరడా జులిపించాలన్నారు. ఈ దాడి ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధితునికి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యే పల్లె సింధూర

## 301 దొంగ పట్టాలు..

# 168 జిరాక్స్ దొంగ పట్టాలు స్వాధీనం

**కదిరి, నవంబర్ 3 ప్రభాతవార్త**

ప్రభుత్వ భూములకు నకిలీ పత్రాలు సృష్టించి ప్రజలను మోసం చేస్తున్న షామీర్ బాషాను అరెస్టు చేసి అతని నుంచి సుమారు 301 దొంగ పట్టాలు.. 168 జెరాక్స్ దొంగ పట్టాలు, 32 పట్టాదారు పాసుపుస్తకాలు స్వాధీనంచేసుకున్నట్లు పట్టణ సిఐ డివి.నారాయణరెడ్డి తెలిపారు.

ఆదివారం మీడియా సమావేశంలో పట్టణ సిఐ మాట్లాడుతూ.. ఈ నెల 13వ తేదిన కదిరి మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 1777-2లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా షేక్‌షామీర్ బాషా, జెసిబితో చదును చేసి భూ కబ్జా చేస్తున్నారన్న సమాచారం మేరకు కదిరి మున్సిపల్ కమిషనర్ పరిశీలించి ఆ విషయంపై పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదు అయినప్పటి నుంచి పరారీలో ఉన్న షేక్ షామీర్ బాషాను ఇటీవల అతని ఇంటి వద్ద అరెస్టు చేశామన్నారు. షామీర్ బాషా మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషాకు ప్రధాన అనుచరుడని, వారు అధికారంలో ఉన్న సమయంలో నాగిరెడ్డి రైల్వే ట్రాక్ పక్కన సర్వే నెంబర్ 1022, 931-1లో ప్రభుత్వం తరుపున నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసే విషయంలో నామమాత్రం కొన్ని పట్టాలను పేదలకు పంపిణీ చేసిన తర్వాత మిగిలినవి తనవద్ద పెట్టుకోమని తనకు ఇవ్వగా వాటిని సుమారు 120 మందికి విక్రయించుకుని ఒక్కొక్కరి నుంచి 30 నుంచి 50 వేల రూపాయలకు విక్రయించి మోసం చేసినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు.

మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదులో సర్వే నెంబర్ 1777-2న గతంలో రెవెన్యూ కార్యాలయంలో పని చేస్తున్నటువంటి రెవెన్యూ అధికారి, పట్టణానికి చెందిన పరికి షామీర్, కొలిమి హర్షద్‌లు నకిలీ పత్రాలు తయారు చేస్తూ గతంలో మృతి చెందిన శ్రీరాములు సహాయంతో దొంగ పత్రాలు తయారు చేయడంతోపాటు నకిలీ సీల్స్ వేసి అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ప్రజలను మోసం చేశారన్నారు. వీరిపై ల్యాండ్ గ్యాబ్రింగ్ ప్రత్యేక కోర్టు అనంతపురం వద్ద హాజరు పర్చగా న్యాయమూర్తి షామీర్ బాషాకు 14 రోజులు జుడీషియల్ రిమాండ్ ఇవ్వడంతోపాటు ముద్దాయిని కదిరి సబ్ జైలుకు తరలించారన్నారు.

పరారీలో ఉన్న ఇద్దరు ముద్దాయిల కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసినట్లు సిఐ డివి.నారాయణరెడ్డి తెలిపారు.



షామీర్ బాషాను అరెస్టు చేసిన ఫైల్

# 'బండిల్స్' నిండా నిర్లక్ష్యం

## - జిరాక్స్ షాపుల ముందు ఓటర్ల జాబితా ప్రత్యక్షం




జిరాక్స్ సెంటర్ల ఎదుట గుట్టలుగా పడి ఉన్న ఓటరు జాబితా బండిల్స్ దృశ్యం

**పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 03, ప్రభాతవార్త**

ఓటరు జాబితా తయారీ.. అత్యంత పకడ్బందీగా మూడోకంటికి తెలియకుండా పూర్తి చేయాల్సిన ప్రక్రియ. జాబితా ప్రచురించాక,జిల్లా కలెక్టర్ అధికారికంగా విడుదల చేసే వరకు ఓటరు జాబితా రహస్యంగా ఉంచాలి. అలాంటిది కొంత మంది అధికారులు, సదరు టెండరు దారుడి నిర్లక్ష్యం కారణంగా ఓటర్ల ముసాయిదా జాబితా 2025' బండిళ్ళు నడిరోడ్డుపై దర్శనమిస్తున్నాయి. అనంతపురం జిల్లా కేంద్రంలోని సాయినగర్ నందు ఓ జిరాక్స్ సెంటర్ ముందు ఈ దృశ్యం బట్టబయలైంది. టెండర్ ప్రక్రియ పూర్తయిన తరువాత ఓటరు జాబితాను అత్యంత గోప్యంగా, భద్రత నిబంధనలను పాటిస్తూ ముద్రించాలి. ఆ తరువాత అంతే రహస్యంగా కలెక్టరేట్‌కు పంపించాలి. జిల్లా కలెక్టర్ అధికారికంగా జాబితాను విడుదల చేసిన తరువాత సంబంధిత శాఖల అధికారులు ఓటరు జాబితాను ప్రజాప్రతినిధులకు చేరవేస్తారు. టెండర్ దక్కించుకున్న టెండర్ దారుడు నిబంధనల మేరకు ఓటరు జాబితానుముద్రించాలి. అయితే సత్యసాయి జిల్లాలో టెండరు పొందిన సదరు టెండరు దారుడు ఓటరు ముసాయిదా జాబితా బండిళ్ళు మరొకరికి సబ్ లీజుకు ఇచ్చాడు. ఆ సబ్ లీజుదారుడు కూడా ఇంకొకరికి సబ్ లీజుకు ఇచ్చాడు. చివరగా లీజు తీసుకున్న వ్యక్తి ఓటరు జాబితాను ఇలా బజారుపాలు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమౌతున్నాయి. అత్యంత రహస్యంగా ఉంచాల్సిన ఓటరు జాబితాలను ఇలా రోడ్డు పాలు చేయడం భారత ఎన్నికల నిబందనలకు విరుద్ధమని ప్రజలు, మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా స్థానికులు కొందరు జిరాక్స్ షాపుముందు పడి ఉన్న ఓటరు జాబితాను ఫోటోలు తీసి జిల్లా కలెక్టర్‌కు,మీడియా ప్రతినిధులకు పంపించారు. ఈ సంఘటనకు కారణమైన సంబంధిత అధికారులు, టెండరు దారుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.

## రేషన్‌కార్డు లబ్దిదారుల కష్టాలు

# ఎప్పటికి తీరేనో..!

- షాపులవద్ద పడిగాపులు పడుతున్న లబ్దిదారులు
- సమయ పాలన పాటించని ఎఫ్‌పీ షాపులు
- ఎండీయూ వ్యవస్థకు స్వస్తి పలికినట్లేనా?



పట్టణంలోని ఒక రేషన్ దుకాణం ముందు సరుకుల కోసం సంచులను వరుసగా ఉంచిన దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త**

నెలనెలా నిత్యవసర సరుకులు తీసుకోవాలంటే రేషన్‌కార్డు లబ్దిదారులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. ఎఫ్‌పీ షాపుల ముందు గంటల తరబడి వేచి ఉంటేతప్ప నిత్యవసరాలు అందని పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అనేక ఎఫ్‌పీ షాపుల డీలర్లు సమయ పాలన పాటించకపోవడంతో దుకాణాలు ఎప్పుడు తీస్తారోనని షాపుల ముందు సరుకులు తీసుకెళ్లడం కోసం తమ వెంట తెచ్చుకున్న సంచులను వరుసలో ఉంచి పడిగాపులు పడే పరిస్థితులు నిత్యం కనబడుతున్నాయి. గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తామని చెప్పి తీసుకొచ్చిన ఎండీయూ వ్యవస్థ సత్ఫలితాలను ఇవ్వకపోగా ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను కొనసాగిస్తుందా లేక పూర్తిగా రద్దు చేస్తుందా అన్న విషయమై స్పష్టత లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో లబ్దిదారులు నిత్యవసరాల కోసం ఇదివరకటి తరహాలో ఎఫ్‌పీ షాపులవద్దకు వెళ్లాల్సి వస్తోంది. ఎఫ్‌పీ షాపులవద్దకు వెళ్లి అక్కడి నుండి సరుకులు తీసుకోవడం లబ్దిదారులకు ప్రహసనంగా మారుతోంది. గంటల తరబడి క్యూ లైన్లలో నిల్చున్నా మీ రేషన్‌కార్డు నా షాపు పరిధిలో లేదని మరొక షాపుకు కేటాయించారని కొందరు డీలర్లు వెనక్కు పంపుతున్నారని పలువురు లబ్దిదారులు వాపోతున్నారు. అధికారులేమో లబ్దిదారులు ఏ ఎఫ్‌పీ షాపు నుండైనా సరుకులు తీసుకోవచ్చుని చెబుతుండగా క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితులు లేకపోవడంతో లబ్దిదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. అధికారులు ఏ రేషన్‌కార్డులను ఏ ఎఫ్‌పీ షాపుకు కేటాయించారో జాబితాలను పక్కాగా ఎఫ్‌పీ షాపులవద్ద ప్రదర్శించేందుకు చర్యలు తీసుకుంటే కొన్ని ఇబ్బందులు తొలగిపోతాయని లబ్దిదారులు కోరుతున్నారు. లేకపోతే అక్కడికెళ్లండి ఇక్కడికెళ్లండని ఎఫ్‌పీ షాపు డీలర్లు తిప్పుకోవడం కొనసాగుతూనే ఉంటుందని వాపోతున్నారు. అంతే కాకుండా ప్రతినెలా ఎఫ్‌పీ షాపుల ద్వారా ఉచిత బియ్యంతోపాటు ఏఏ సరుకులు పంపిణీ చేస్తున్నారో ముందుగానే ప్రకటన చేయాలని రేషన్ కార్డు లబ్దిదారులు కోరుతున్నారు.



దుకాణం తెరవడం కోసం వేచి చూస్తున్న దృశ్యం

## లక్ష్మినరసింహుని భక్తులకు

# లడ్డు ప్రసాదం కూడా కరువే..!

- లడ్డు తయారీ, విక్రయాలకు టెండర్లు పిలవని దేవాదాయశాఖ
- అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న శ్రీవారి భక్తులు



పెన్నహోబిళంలోని లడ్డు ప్రసాదం విక్రయించే గదులకు తాళాలు వేసిన దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త**

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు స్వామివారి లడ్డు ప్రసాదం కూడా కరువైంది. ఇదివరకు అడపదడపగా అప్పుడప్పుడు ఇక్కడ లడ్డు ప్రమాదం విక్రయాలు జరుగగా గడిచిన దాదాపు 6 నెలల కాలంగా పూర్తిగా ప్రసాదం ఊసే లేకపోవడంతో శ్రీవారి భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది మంది, శనివారాలు, పండుగల సమయంలో వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తుండగా స్వామివారి ప్రసాదం కూడా అందుబాటులో లేకపోవడంపై వారు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే... ప్రసిద్ధ ఆలయాల్లో దేవాదాయ ధర్మాదాయశాఖ భక్తులకు లడ్డు ప్రసాదం అందించడం కోసం టెండర్లను పకడ్బందీగా నిర్వహించి ఎంతో నియమ నిష్టలతో ఆలయంలోనే లడ్డు తయారీ పోటును ఏర్పాటు చేసి నాణ్యమైన లడ్డును అందరికీ అందుబాటు ధరలో లాభాపేక్ష లేకుండా విక్రయించడం జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఇక్కడ మాత్రం ఒక క్రమ పద్ధతి లేకుండా, రికార్డులు నిర్వహించకుండా కేవలం పండుగల సమయాలు, రద్దీ రోజుల్లో ఎక్కడో మిఠాయి దుఖాణదారులు తయారు చేసిన నాణ్యత కూడా సరిగ్గాలేని లడ్డును తెచ్చి విక్రయించడం పరిపాటిగా మారింది. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదంపట్ల దేవాదాయశాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. కళ్లకు అద్దుకొని స్వీకరించే పవిత్రమైన లడ్డు ప్రసాదంపట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని భక్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా లడ్డు తయారీ, విక్రయాల కోసం ఆన్‌లైన్‌లో టెండర్లు పిలిచి అనుభవజ్ఞులకు టెండర్ ఇచ్చి ఆలయంలోనే పోటును ఏర్పాటు చేసి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పవిత్రంగా లడ్డును తయారు చేయించి విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## రోడ్డు పనుల్లో భాగంగా జేసిబిలను ప్రారంభించిన ఎమ్మెల్యే




జెసిబిలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**నంబులపూలకుంట, నవంబర్ 3 ప్రభాతవార్త**

రోడ్డు పనులలో భాగంగా నూతనంగా తెచ్చిన జేసిబిలను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. మండలంలో కదిరి నుంచి రాయచోటి రోడ్డు పనుల్లోభాగంగా కాంట్రాక్టర్ కృష్ణమోహన్‌నాయుడు తెచ్చిన నాలుగు జేసిబి ఇటాచీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు పనులను త్వరితగతిన ప్రారంభించి డిసెంబర్‌లో పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అండర్15 బాలికల జట్టుకు డి.చక్రిక,బి.తేజశ్విని ఎంపిక





ఎంపికైన క్రీడాకారిణిలు

**అనంతపురం టవర్‌క్లాక్, 3 నవంబర్ ప్రభాతవార్త**

ఒరిస్సాలో కటక్‌లో జరగనున్న ఆంధ్రా అండర్ 15 బాలికల జట్టు2024-25 సీజన్‌కు ప్రాతినిధ్య వహించడానికి డి.చక్రిక, బి.తేజశ్వినిలు ఎంపికయ్యారని అనంతపురం జిల్లా క్రికెట్ అసోషియేషన్ ఇన్‌చార్జ్ సెక్రెటరీ వి.బీమలింగారెడ్డి తెలిపారు. అనంతపురంనకు చెందిన చక్రిక రైట్‌ఆర్మ్‌లెగ్ స్పిన్నర్ మరియు రైట్‌హ్యాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ ఈమె జోనల్ మ్యాచ్‌లు ,స్టేట్ ప్రాబబుల్స్ మ్యాచ్‌లలో మంచి ప్రదర్శన కనబరిచారు. కదిరికి చెందిన బి. తేజశ్విని రైట్‌ఆర్మ్ మీడియం పేస్‌బౌలర్, రైట్‌హ్యాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్. ఇంటర్ డిస్ట్రిక్ట్,ఇంటర్ జోనల్ మ్యాచ్‌లలో మంచి ప్రదర్శన కనబరిచారు. ఎంపికైన క్రీడాకారులు స్టేట్ క్యాంప్‌కోసం నవంబర్5న వైజాగ్‌కు రిపోర్ట్ చేయాలి. మరియు నవంబర్ 21 నుండి కటక్‌లో ఆడబోయే బిసిసిఐ అండర్ 15 మహిళల టోర్నమెంట్‌కు వెళతారు.

## ఆదర్శ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాల రోడ్డుకు మోక్షం ఎప్పుడో..?!

- పాలకులు మారుతున్నా కార్యరూపం దాల్చని కొత్త రోడ్డు నిర్మాణం
- నిత్యం సాహసోపేతంగా మారుతున్న స్కూల్ బస్సు రాకపోకలు
- అనేక ప్రమాదాలు జరిగినా గుణపాఠం నేర్చుకోని పాలకులు



చిన్నముష్టూరులోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాలకు వెళ్లే మట్టి రోడ్డు కొండ గుట్టల మధ్య అధ్వాన్నంగా ఉన్న దృశ్యం

వివరాలు 3లో...

## నేడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి రాక

**పుట్టపర్తి, నవంబర్ 03, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ,స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ఎ.సత్యప్రసాద్ సోమవారం జిల్లా అభివృద్ధి సమావేశంలో పాల్గొననున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆయన సోమవారం ఉదయం బెంగుళూరు నుండి రోడ్డు మార్గం గుండా బయలు దేరి ఉదయం 10:00 గంటలకు పుట్టపర్తి చేరుకుంటారని, పట్టణంలోని సాయిఆరామం ఫంక్షన్ హాలు నందు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు ఎన్‌డిఎ కూటమి నాయకులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారని, మధ్యాహ్నం 02:00 గంటల నుండి సాయంత్రి 05:00 గంటల వరకు పిజిఆర్‌ఎస్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ శాఖలహెచ్‌ఓడిలతో జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయిజిల్లాకు చెందిన మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, హిందూపురం ఎంపి బి.కె.పార్థసారథి, నియోజకవర్గంకు సంబంధించిన ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు.



మంత్రి సత్యప్రసాద్

## పాత ఆరోగ్య కేంద్రంకు అనారోగ్యం

బ్రహ్మసముద్రం, నవంబర్ 3 ప్రభాతవార్త



పాత సబ్‌సెంటర్

మండల కేంద్రంలో గ్రామం నడిబొడ్డున పాత ఆరోగ్య కేంద్రంకు గ్రహణం పట్టింది. పిహెచ్‌సి కట్టినప్పటి నుంచి అటుపక్క తిరిగి చూసిన అధికారి లేదు. గతంలో ఎందరో వైద్యాధికారులు ఇక్కడ విధులు నిర్వహించి ఎంతో మందికి వైద్య సేవలు అందించి వెళ్లిన దాఖలాలు మెండుగా ఉన్నాయి. అలాంటి ఆరోగ్య కేంద్రం ఇప్పుడు పందుల గూడు కంటే ఎక్కువగా దుర్గంధం వెదజల్లుతోంది. చుట్టూ ప్రహరీగోడతో ఉండిన ఈ ఆసుపత్రి రూపు నామ క్రియలు లేకుండా పోయింది. ఈ భవనము లో డాక్టర్లకు విడిది. క్లీనిక్ ఏయన్‌యంకు క్వార్టర్ సైతం ఎంతో ఆహ్లాందగా ఉండే ఈ ఆసుపత్రి భవనం పెచ్చులూడి చుట్టూ పిచ్చి మొక్కలతో నిండి చుట్టుపక్కల వారు వ్యర్థాలు తెచ్చి ఇక్కడ పడేసి పోతున్నారు. చుట్టుపక్కల వారికి వర్షం వస్తే దుర్గంధం వెదజల్లి ప్రజలు రోగాలు పడుతున్నారు. అధికారులు ఎవ్వరూ ఇటుపక్క వచ్చిన దాఖలాలు లేవు. ఇకనైనా అధికారులు స్పందించి ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న చెత్త చెదారం తొలగించి ప్రజలను రోగాల భారిన పడకుండా చూసి, ఈ భవనం మరమ్మత్తులు చేయిస్తే సబ్‌సెంటర్ పనికి వస్తుంది కావున అధికారులు తక్షణం స్పందించాలని చుట్టుపక్కల ప్రజలు కోరుతున్నారు.



భవనం చుట్టూ వ్యర్థాలు పడవేసిన వైనం

## మల్లేశ్వర ఆలయంలో.. మరుగుదొడ్లులేక పర్యాటకుల అవస్థలు

కంబదూరు, నవంబర్ 3 ప్రభాతవార్త



మల్లేశ్వరస్వామి ఆలయం

కేంద్ర పురావస్తు శాఖ పరిధిలో కొనసాగుతున్న కంబదూరు మల్లేశ్వరస్వామి ఆలయంలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. ఆలయాన్ని సందర్శించే పర్యాటకులకు మరుగుదొడ్ల సౌకర్యం, విశ్రాంతి గదులు లేకపోవడంతో నాన అవస్థ లు పడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దర్శనీయ శివాలయాల్లో మల్లేశ్వర ఆలయానికి ప్రముఖ స్థానం కలదు. అలాంటి ఆలయంపై పురావస్తు శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల పర్యాటకులు మండిపడుతున్నారు. పలుమార్లు గ్రామస్తులు అడుగగా మరుగుదొడ్ల మంజూరులో ఉన్నాయని నిర్మాణం చేపడుతామని చెబుతున్నప్పటికీ ఇంతవరకు కూడా అధికారులు వాటి గూర్చి పట్టించుకోకపోవడం గమనార్హం. కార్తిక మాసం ప్రారంభం కావడంతో పర్యాటకులు సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో స్వామివారి దర్శనం కోసం మల్లేశ్వర ఆలయానికి సందర్శిస్తుంటారు. అయితే మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో కొంత మంది ఆలయ ఆవరణంలోని ఆరు బయట మూత్ర విసర్జన చేస్తున్నారు. కనీసం సౌకర్యాలు కేంద్ర పురావస్తు శాఖ అధికారులు కల్పించకపోవడంతో మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురావస్తు శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మరుగుదొడ్ల నిర్మానానికి చర్యలు తీసుకోవాలని పర్యాటకులు వేడుకుంటున్నారు.

## కొనసాగుతున్న టిడిపి సభ్యత్వం

శెట్టూరు, నవంబర్ 3 ప్రభాతవార్త



టిడిపి సభ్యత్వం నిర్వహిస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేకు శెట్టూరు మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు జోరుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలుగుదేశ పార్టీ సభ్యత్వం వంద రూపాయలు పెట్టి ఏ పార్టీ వారైనా సభ్యత్వం తీసుకుంటే వారికి పార్టీలకు అతీతంగా ఐదు లక్షల ప్రమాద భీమాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. అందువల్ల ఈ సదావకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి, జిల్లా అధికార ప్రతినిధి పి.రామరాజు, మాజీ జడ్పిటిసి గురుప్రసాద్, సర్పంచు కుమార్, మ ఆజీ బిసి సెల్ అధ్యక్షుడు నగేష్‌యాదవ్, కంబాలపల్లి చిత్తప్ప, జయరాములు, హెచ్.తిప్పేస్వామి, హెచ్.నాగభూషణ, గౌనిబుజ్జప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు చెరుకూరి గంగులయ్యకు ఘన సన్మానం.

తనకల్లు, నవంబర్ 03 ప్రభాతవార్త:



గంగులయ్యకు సన్మానిస్తున్న దళిత నాయకులు

తనకల్లు మండల వార్పురువాండ్లపల్లికి చెందిన చెరుకూరి గంగులయ్యకు ఆదివారం హిందూపురంలో సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ అన్ని కుల సంఘాలు, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ వారు రాష్ట్రీయ హిందూ పరిషత్ వారు గంగులయ్యకు ఎస్సీ,ఎస్టీలకు చేస్తున్న సేవలకు, వారి సేవలను గుర్తించి మరల గంగులయ్యకు ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మహానటరింగ్ కమిటి ఇచ్చినందుకు కలెక్టర్‌కి ధన్యవాదాములు అదే విధంగా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ నేషనల్ ఛైర్మెన్ మరియు పౌండర్ అయినా శ్రీ సింగమల వెంకటరమణకి ఈ సభాముఖంగా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల నాల్గవ తరగతి ఉద్యగుల సంఘం గౌరవ అద్యక్షులు శ్రీ కోటకొండ క్రిష్టప్ప గంగులయ్య సేవలను క్లుప్తంగా సభకు వివరించారు. హాజరైన సభ్యులందరూ మీ సేవలు మరింత విస్తృతంగా చేయాలని కోరడమైనది. గంగులయ్య మాట్లాడుతూ ఇంత మంచి సేవ చేసే బాగ్యం కలిగించినారు కనుక మరింత విస్తృతంగా తిరిగి సమస్యలను సంబంధిత అధికారుల దగ్గరకు తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని, నాభాద్యత నెరవేరుస్తానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి నాగేంద్ర, అంకే రాజప్ప, మోతుకుపల్ల కిష్టప్ప, ముత్యాలప్పస్వామి, నంద కుమార్, శివకుమార్, గోవిందప్ప, వన్నంపల్లి నరేష్, ఎంఎన్ మూర్తి, ఉద్యోగ సంఘాలు, మొదలగు వారు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బండి

డి.హీరేహాళ్, నవంబర్ 03 ప్రభాతవార్త:



నూతన వధూవరులతో వారిని సంఘం అధ్యక్షులు

మూడుముళ్ల మీ వివాహ బంధం నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో సాగాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్ప నూతన వధూవరులను ఆశీర్వదించారు. రవీంద్రనాథ్ రెడ్డి, వేమారెడ్డిల ఆహ్వానం మేరకు ఆదివారం రాయదుర్గం పట్టణంలోని నేషనల్ కన్వెన్షన్‌హాల్ లో జరిగిన రూపాంబిక, నవీన్‌కుమార్‌రెడ్డి, వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం యాదవుల సరోజ ఆహ్వానం మేరకు పట్టణంలోని చిందనూరు ఫంక్షన్ హాల్‌లో జరిగిన అశ్విని, అనిల్‌కుమార్‌ల వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులకు తన సుభాసిస్సులు అందించారు. ఎలాంటి పొరపొచ్చలు లేకుండా మీ వివాహ బంధం సౌఖ్యంగా ఉండాలని సుఖంగా జీవించాలని అయిన వధూవరులకు ఆశీస్సులు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో ఆయన వెంట ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రుడు గొల్ల నాగరాజు ఉన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన వైఎస్ఆర్‌సిపి నాయకులు



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న వైకాపా నాయకులు

శెట్టూరు, నవంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని యాటకల్లు గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు ఈశ్వరప్ప ఆహ్వానం మేరకు వారి కుమారుడు మహేష్, సహితల వివాహ వేడుకల్లో పట్టణంలోని కరణం ఫంక్షన్ హాల్‌లో పాల్గొని నూతన వధువరులను ఆశ్వీరదించారు. అనంపతురం జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి నాయకులు మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, వైఎస్ఆర్‌సిపి నాయకుడు బోయ తిప్పేస్వామి, జడ్పిటిసిలు, గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపిటిసిలు, వైఎస్ఆర్‌సిపి నేతలు పాల్గొన్నారు.

## రామకృష్ణ వృద్ధాశ్రమంలో అన్నదానం

రాయదుర్గం, నవంబర్ 03 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని శ్రీ రామకృష్ణ వృద్ధాశ్రమంలో ఆదివారం శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య ల్యాబ్ కుటుంబ సభ్యులు సహకారంతో ఉదయం అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ సందర్బం అంటూ ఏమీ లేకపోయినా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్దులతో సంతోషంగా గడపాలని రాయదుర్గం పట్టణంలోని ఆరోగ్య ల్యాబ్ ప్రదీప్ కుటుంబ సభ్యులు మా సంస్థ సభ్యులను సంప్రదించి ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, ప్రభావతి, దేవరాజు, అనూష, హంస, అంజి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ రాయలసీమ మోడరన్ రైస్‌మిల్లు ప్రారంభోత్సవం

తనకల్లు, నవంబర్ 03 ప్రభాతవార్త:



రైస్‌మిల్ మిల్లును ప్రారంబిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో న్యూ రాయలసీమ మెదరన్ రైస్‌మిల్లు ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా రైస్‌మిల్లు ఓనర్ బొంతలపల్లి బిఎస్ బకష్ మాట్లాడుతూ గతంలో మామూలు విషను వేశాను ఇప్పుడు కొత్తగా మిల్‌టెక్ ఖరీదైన మిషన్ వేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా బియ్యం నాణ్యత కూడా ఉంటుందని, నూకలు మట్టి పెల్లలు ఇలాంటివన్నీ డివైడ్ చేస్తుందన్నారు. ఇది జపాన్‌కు చెందిన మిల్‌టెక్ పరికరాలు ఈ విషన్ విలువ దాదాపు కోటి పైచిలుకు అని ఆయన అన్నారు. అదే విధంగా ఓ రైతు మాట్లాడుతూ కొక్కంటిక్రాస్ లో ఇలాంటి విషన్ లేక రైతులు ఎంతో ఇబ్బంది పడే వాళ్లమని అప్పుడు కదిరి, నల్లచెరువు, ములకలచెరువు, కొత్తకోటకు వెళ్లే ఒడ్లుశ అడించుకుని వచ్చేవాళ్లం ఇప్పుడు బిఎస్ బకష్ రైస్ మిల్ వేయడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంది. గతంలో రైస్‌మిషన్ అది కూడా బాగానే ఉండినది, మాకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూశారు. రైతులపై అభిమానంతో ఆ ప్రయతతో పలకరించి వ్యక్తి ఎవరంటే బకాష్ అని గర్వంగా చెప్పుకోవచ్చు అన్నారు. ఎప్పుడు చిరునవ్వులతో పలకరించే రైస్‌మిల్లు ఓనర్ బిఎస్ బకష్‌కు తనకల్లు మండలంలో ఉన్న రైతులు అందరూ రుణపడి ఉన్నామని ఆయన అన్నారు. కొక్కంటిక్రాస్ లో రైస్‌మిల్లు మిషన్ ప్రారంభించినందుకు మండల రైతులు దాదాపు వేల మంది హాజరైసంతోష పడ్డారు. అబూబకర్ మాట్లాడుతూ వచ్చినటువంటి రైతులకు పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ బకాష్ సతీమణి కైసర్, కుమారుడు అబూబకర్, ఖదీర్‌బాష, వెంకటేష్, రాజు, నందకిషోర్, రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం డివిజన్ అసోషియేషన్ ఏకగ్రీవంగా ఎన్నిక

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో కళ్యాణదుర్గం డివిజన్ అసోషియేషన్‌కు సంబంధించిన 2024-27 సంవత్సరంకు సంబంధించి డివిజన్ భాడీ ఏర్పాటు విషయంలో జరిగిన ఎన్నికలలో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోషియేషన్ ప్రెసిడెంట్‌గా డిప్యూటీ తహశీల్దార్ రత్నశ్యామ్‌రాయి (బొమ్మనహాల్), అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే పాయింట్ రాయదుర్గం, వైస్‌ప్రెసిడెంట్ వన్‌గా బసవకుమార్ డిప్యూటీ తహశీల్దారు డీహీరేహాల్, వైస్ ప్రెసిడెంట్-2గా విజయలక్ష్మి డిప్యూటీ తహశీల్దార్ గుమ్మఘట్ట, వైస్‌ప్రెసిడెంట్ త్ర-3 తిప్పేస్వామి డిప్యూటీ తహశీల్దార్ కుందుర్పి, సెక్రటరీగా గురుబ్రహ్మారీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ కుందుర్పి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతమ్ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శెట్టూరు, జాయింట్ సెక్రటరీ-1 నాగిరెడ్డి రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బ్రహ్మసముద్రం, జాయింట్ సెక్రెటరీ-2 తలారి వెంకటేషులు సీనియర్ అసిస్టెంట్ కళ్యాణదుర్గం, జాయింట్ సెక్రెటరీ-3 శ్రీనివాసులు నెహ్రూ డ్రైవర్, ట్రెజరర్‌గా వెంకటేషులు డిప్యూటీ తహశీల్దార్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కళ్యాణదుర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



నూతన కార్యవర్గ సభ్యులు

## కర్ణాటక మద్యం స్వాధీనం

కంబదూరు, నవంబర్ 3 ప్రభాతవార్త

కంబదూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధజలో ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులు జరుపగా శెట్టూరు మండలం అనుంపల్లి గ్రామంలో 25 కర్ణాటక మద్యం టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌చార్జ్ ఎక్సైజ్ సిఐ సునీల్‌కుమార్ ఆదివారం మీడియా తెలిపారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాశ్వత వజ్రకవచ సేవకు రూ.లక్ష విరాళం



దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందచేస్తున్న ఆలయ అధికారులు

గుంతకల్లు, నవంబర్ 3 ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన టి.స్కందదర్శన్, లక్ష్మీశిరీష దంపతులు కసాపురంలోని శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి శాశ్వత వజ్రకవచ సేవకు లక్ష రూపాయలను విరాళంగా అందచేశారు. ఆదివారం ఆలయ అధికారులకు ఈ మొత్తాన్ని అందచేశారు. ఈ సందర్భంగా దాతలకు స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదాలను అందచేశారు.

## సిపిఎం కార్యదర్శిగా నిర్మల



సిపిఎం కార్యదర్శి నిర్మల

గుత్తి, నవంబర్ 3 ప్రభాతవార్త

సిపిఎం పార్టీ గుత్తి మండల కార్యదర్శిగా నిర్మలను ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆమెతో పాటు కమిటీ సభ్యులుగా రామకృష్ణ, రేణుక, మల్లికార్జున, మల్లేష్, రమేష్, రంజిత్‌నాయక్, రామేశ్వరి, మద్దిలేటిలు ఎంపికయ్యారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా కమిటీ పేర్కొంది.

## చెత్తకుప్పలా మారిన ఎంఎస్ కళాశాల క్రీడామైదానం



చెత్తకుప్పలా మారిన క్రీడామైదానం

గుత్తి, నవంబర్ 3 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో ప్రాధాన్యత కలిగిన మాల్టస్ స్మిత్ జూనియర్ కళాశాల క్రీడామైదానం చెత్తకుప్పలా మారింది. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా క్రీడా మైదానంలో టపాసులు విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయించారు. దాదాపు పది దుకాణాలు ఏర్పాటు చేయడం జరిగింది. దుకాణదారులతో లైసెన్స్ రూపేనా డబ్బులు వసూలు చేసిన అధికారులు తదుపరి పండుగ అయిపోయిన తరువాత మైదానం శుభ్రత మరిచారు. దుకాణదారులతో డబ్బులు వసూలు చేయడమే తప్ప క్రీడా మైదానాన్ని శుభ్రం చేయించాలన్న ఆలోచన అధికారులకు రావడంలేదు. దీంతో విద్యార్థులు, వాకింగ్ వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలని ప్రభుత్వం, అధికారులు ప్రకటనలు జారీ చేస్తున్నారే తప్పా అమలుకు నోచుకోవడం లేదన్న దానికి ఇదే నిదర్శనమని చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రీడామైదానాన్ని శుభ్రం చేయించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా కెంపెగౌడ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న దృశ్యం

అమరాపురం, నవంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురంలో కుంచిటిగ వక్కలిగ ఆరాధ్యదైవంగా భావించే కెంపెగౌడ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమాన్ని ఆదివారం హేమావతికి వెళ్లే రోడ్డు సర్కిల్‌లో కుంచిటిగ వక్కలిగల ప్రముఖులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు ఇంటి నుండి కలశాలతో విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెంపెగౌడ యువక సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా కెంపెగౌడ విగ్రహం ఏర్పాటుకు పార్టీలకు అతీతంగా విరాళాలు అందించి ప్రోత్సహించాలని నాగోనపల్లి మంజునాథ్ కోరారు. ప్రముఖులు మాట్లాడుతూ తమవంతు సహాయ సహకారాలు అందించి ఈ కార్యక్రమానికి తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ముఖ్యనాయకులు విశ్వేశ్వర, గణేష్, విఎం పాండురంగప్ప, హాలుకూరు కాంతరాజు, కృష్ణమూర్తి, నాగోనపల్లి మంజునాథ్, కెఎన్‌పల్లి సురేష్, ఎన్‌ఆర్ నళిని రంగేగౌడ్, అనంతరాజు, బిఎల్‌ఆర్ వీరకేతరాయప్ప, ఉగ్రనరసింహ, శ్రీనివాస్‌రెడ్డి, హాలుకూరు సురేష్, నాగభూషణ్, తిమ్మేగౌడ, బంగారుపాళ్యం తిప్పేస్వామి, బంగారప్ప నాగరాజు, గురుసిద్ధప్ప, టైల్స్ నాగభూషణ్, డాక్టర్ గుండప్ప, మద్దనకుంట హనుమంతరాయ, త్రిలోక్, పరమేశ్వరప్ప, చంద్రశేఖర్‌గౌడ్, రఘు, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

## 12వ పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి




మాట్లాడుతున్న యుటిఎఫ్ నేతలు

ధర్మవరం రూరల్, నవంబర్ 3 ప్రభాతవార్త

12వ పిఆర్‌సిని వెంటనే ప్రకటించారని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సెట్టిపి జయచంద్రారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ తెలిపారు. ఈ సందర్బంగా ధర్మవరం పట్టణంలోని స్థానిక యుటిఎఫ్‌కార్యాలయంలో ధర్మవరం, అర్బన్, రూరల్ కమిటీల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు శెట్టి జయచంద్రారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్‌లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 10వ తేదిన కదిలో జిల్లా స్వర్ణోత్సవ మహాసభలు చేసుకుంటున్నామని, అందులో భాగంగా నేడు మండల కమిటీలు ఎన్నికల అధికారి రామకృష్ణనాయక్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది అని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా మల్లేశు, పెద్దకోట్ల సురేష్ హాజరు కావడం జరిగిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం యుటిఎఫ్ ఎంతో పోరాటం చేసిందని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు 5 నెలల కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రకటించలేదు. కాబట్టి 12వ పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి అని ఉపాధ్యాయులకు 20 వేలకోట్ల బకాయిలు చెల్లించాల్సింది ఉందని, కేవలం 350 కోట్లు మాత్రమే చెల్లించారని తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయులు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పిఆర్‌సి కమిషన్ వేసి ఐఆర్ 30 శాతం వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, బకాయిలు ఉన్న పిఎఫ్, ఏపిజేఎల్ ఐసి చెల్లించాలని, ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఎన్నికైన నూతన సభ్యులు ఉపాధ్యాయ సమస్యల పట్ల విద్యా రంగ పరిరక్షణకై తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ధర్మవరం పట్టణ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలుగా జింక హరికృష్ణ, పోసా సాయి గణేష్, ధర్మవరం రూరల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలుగా ఎం.ఆంజినేయులు, జనార్దన్‌బాబు ఎన్నికయ్యారు అని తెలిపారు. అలాగే ధర్మవరం అర్బన్ గౌరవాధ్యక్షులుగా రామకృష్ణనాయక్, ఉపాధ్యక్షులుగా ఆంజినేయులు, ఉపాధ్యక్షురాలుగా లతా దేవి, కోశాధికారిగా రామాంజినేయులు, జిల్లా కౌన్సిలర్లుగా మేరీ వరకుమార్, మణిమాల, లక్ష్మయ్య, రాంప్రసాద్, ధర్మవరం రూరల్ గౌరవ అధ్యక్షులుగా పూజారి విజయభాస్కర్, ఉపాధ్యక్షురాలుగా తులసి, ఉపాధ్యక్షులుగా వెంకట కిషోర్, కోశాధికారిగా అమర్, నారాయణరెడ్డి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు.

## ఉత్సాహంగా జరిగిన ఉరగాద్రి బాలోత్సవం పోటీలు

### - చదరంగం, క్విజ్, వకృత్వం, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న 400 మంది విద్యార్థులు



చెస్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న చిన్నారుల దృశ్యం



చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులతో నిర్వాహకులు

ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉరగాద్రి బాలోత్సవం పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. నవంబర్ 14న జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పోటీలు జరుగుతుండగా ఆదివారం జరిగిన చదరంగం, క్విజ్, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీల్లో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర ్భంగా నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసి వారిలో ఏదైనా సాధించగలమన్న ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్న ఉద్దేశంతో ప్రతి ఏడాది జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉరగాద్రి బాలోత్సవం పోటీలను నిర్వహించడం పరిపాటిగా వస్తోందన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బాలల దినోత్సవం రోజు ప్రోత్సాహక బహుమతులను అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పోటీల పర్యవేక్షకులు, నిస్వార్థ ఫౌండేషన్ సభ్యులు సునీత, శైలజ, నాగరత్న, జ్యోతి, శ్రీదేవి, నిర్మల, లక్ష్మి, భాగ్య, యుగంధర్, చంద్రమోహన్, శ్రీనివాస్, వేణుగోపాల్, పోతురాజు, మల్లేష్, చిరంజీవి, నూర్ తదితరులు పాల్గొన్నారు.




## కర్ణాటకలో శక్తిపథకం వలన హాసనాంబ దేవిని దర్శించుకున్న 19లక్షలమంది భక్తులు - డికె.శివకుమార్


ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్

బెంగళూరు,నవంబర్ 3,ప్రభాతవార్త ప్రతినిధి

కర్ణాటక సర్కారు అమలుచేస్తున్న బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం శక్తిపథకం వలన హాసన్‌లో ఆదివారం ముగిసిన హాసనాంబ దేవిను 19లక్షల మంది దర్శించుకునిదేవి కృపకు పాత్రుల య్యారని ఉపముఖ్య మంత్రి డికె.శివకుమార్ చెప్పారు. ఈమేరకు ఆదివారం శివకుమార్ ప్రకటన విడుదల చేశారు.శక్తిపథకం అమల్లో ఉండటంతో వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది మహిళలు హాసన్ పట్టణానికి వచ్చి హాసనాంబదేవిను దర్శించుకుని పూజలు జరిపారు.ఒకలెక్క ప్రకారం భక్తులకు దేవిదర్శనం కోసం అమ్మిన టిక్కెట్ల వలన సుమారు 9కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని దేవాలయం వర్గాలు తెలిపాయి.శక్తిపథకాన్ని ఇకముందు కూడా కొనసాగిస్తాం. దూర ప్రాంతాల నుంచి ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించిన 19లక్షల మంది భక్తులు దేవిని దర్శించు కున్నారు.సర్కారు పథకం వలన ఇంతమందికి లబ్ది చేకూరిందని అన్నారు.9రోజుల్లో 9కోట్ల రూపాయల ఆదాయం రావటం కూడా మంచి చేసిందన్నారు.ఇన్నాళ్లు రాష్ట్రంలోని చూడదగ్గ ప్రదేశాలను ఇపుడు మహిళలు తండోపతండాలుగా చూస్తున్నారు.ఇదంతా శక్తిపథకం వలన జరిగిందని ఉపముఖ్యమంత్రి చెప్పారు.

## కన్నడ సిన్మా దర్శకుడు గురుప్రసాద్ ఆత్మహత్య

బెంగళూరు,నవంబర్ 3,ప్రభాతవార్త ప్రతినిధి


కన్నడ సిన్మా దర్శకుడు గురుప్రసాద్ (ఫైల్‌ఫోటో)

కన్నడ సినిమా రంగంలో ప్రతిభావంతుడైన దర్శకుడు గురుప్రసాద్ (52) బెంగళూరులో ఆత్మహత్య చేసుకున్నాడు.సిన్మాల కోసం చేసిన అప్పులను తీర్చలేక అప్పులవాళ్ల బాధ భరించలేక తనుండే అపార్టుమెంటులో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మాదనాయకన హళ్లి పోలీసులు మరియు బెంగళూరు గ్రామీణ ఎస్పి సికె.బాబా తెలిపిన వివరాల మేరకు గురుప్రసాద్ మాదనాయకనహళ్లిలో తాను నివసించే అపార్టుమెంట్‌లో మూడు రోజుల కిందట ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈసమయంలో ఈయన భార్య పండగ కోసం పుట్టింటికి వెళ్లింది.కన్నడ సిన్మా రంగంలో 2006 నుంచి పనిచేస్తున్న దర్శకుడు గురుప్రసాద్ ఎద్దేళు మంజునాథ,మత,ఎరడనే సల,డైరెక్టర్స్ స్పెషల్,రంగనాయక అనే సినిమాలకు దర్శకత్వం వహించారు.ఈయన దర్శకత్వంలో వచ్చిన ఎద్దేళు మంజునాథ సిన్మాకు రాష్ట్ర ఉత్తమ చలనచిత్రం అవార్డు గెలుచుకుంది.సిన్మాల కోసం చేసిన అప్పుల వలన ఈయన తరచుగా తను ఉండే అద్దెఇళ్లను మార్చేవాడని పోలీసులు తెలిపారు.రామనగర జిల్లా కనకపుర తాలూకాకు చెందిన గురుప్రసాద్ కన్నడ సినిమాల కోసం ఉత్తమ సేవలు అందించారు.ఈయన మృతికి ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ తదితరులు సంతాపం వెలిబుచ్చారు.కర్ణాటకలో గత నాలుగురోజులుగా వరుస శెలవుల వలన ఈయన ఆత్మహత్య విషయం బయటకు రాలేదు.మాదనాయకనహళ్లిలోని గురుప్రసాద్ నివాసం ఉండే అపార్టుమెంట్‌నుంచి దుర్వాసన రావటంతో ఇరుగుపొరుగు నివాసులు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసుల సమక్షంలో గురుప్రసాద్ ఇంటి తలుపులు తెరవటంతో ఈయన ఆత్మహత్య చేసుకున్న సంగతి బయటపడింది.స్థలానికి వేలిముద్రల టీం,ఎఫ్ఎస్ఎల్ టీం పోలీసులు హాజరై సాక్ష్యాలు సేకరిస్తున్నారు.

## బెంగళూరు హెమ్మిగెపురలో అతిఎత్తైన స్కైడెక్ నిర్మాణానికి స్థలం ఎంపిక చేసిన బిబిఎంపి

బెంగళూరు,నవంబర్ 3,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు నగర అందాలను అతిఎత్తైన వీక్షణ గోపురం నుంచి తిలకించేందుకు పర్యాటకులను ఆకర్షించేందుకు బిబిఎంపి బెంగళూరులోని హెమ్మిగెపుర వార్డులో అతిఎత్తైన వీక్షణాగోపురం స్కైడెక్‌ను నిర్మించేందుకు స్థలాన్ని ఎంపిక చేసింది.ఈమేరకు బిబిఎంపి అధికారులు వివరాలు తెలిపారు.ప్యారిస్‌లోని ప్యారిస్ టవర్ మాదిరిగానే అతి ఎత్తైన టవర్‌ను స్కైడెక్‌గా నిర్మిస్తారు. భూమినుంచి 325మీటర్ల ఎత్తులో ఈ వీక్షణా గోపురాన్ని వందల కోట్ల రూపాయలతో నిర్మిస్తారు.ఈటవర్ పైన విశాలమైన ప్రాంతంలో పర్యాటకులు నడుస్తూ బెంగళూరు నగర అందాలను వీక్షించవచ్చు.బెంగళూరుకు పెద్ద సంఖ్యలో వస్తున్న విదేశీపర్యాటకులకు ఈస్థలం ఒక పిక్నిక్ స్పాట్‌గా బిబిఎంపి అభివృద్ధి చేయనుంది.ఇది నర్మదా సరోవర్ వద్ద నిర్మించిన సర్దార్ వల్లభబాయి పటేల్ విగ్రహం కంటే అతి ఎత్తులో ఉంటుంది.బెంగళూరు పాలిట ఈ స్కైడెక్ ప్రత్యేక ఆకర్షణగా రూపొందించేందుకు బిబిఎంపి అన్ని చర్యలు తీసుకోనుంది.ప్రవేట్ పబ్లిక్ భాగస్వామ్యంలో దీనిని నిర్మాణం చేపట్టాలనే ఆలోచనలో పాలికె అధికారులు ఉన్నారు.


స్కైడెక్ చిత్రం

## చిక్కబళ్లాపుర జిల్లాలో వ్యవసాయ కుంటలో పడి ముగ్గురు మృతి

చిక్కబళ్లాపుర,నవంబర్ 3,ప్రభాతవార్త ప్రతినిధి

చిక్కబళ్లాపుర జిల్లా కంబత్తన హళ్లి గ్రామంలో ఆదివారం ఒక వ్యవసాయం నీటి కుంటలో మునిగి ఒక యువతితో సహా ముగ్గురు మృతి చెందారు.పేరేసంద్ర పోలీసులు తెలిపిన వివరాల మేరకు దీపావళి పండగ కోసం కంబత్తనహళ్లి గ్రామానికి వచ్చిన రంజిత్ (27)అభిలాష్ (21), మరియు రమ్యా (24)అనే యువతీ యువకులు పండగను ముగించుకుని ఆ తరువాత గ్రామానికి సమీపంలోని ఒక పొలంలో సాగునీటికోసం ఒక రైతు తవ్వించిన కృషిహొండ (నీటిమడుగు)లో ఈత కొట్టేందుకు ఈ ముగ్గురు దిగారు.కృషిహొండలో లోతు ఉండటంతో ఈ ముగ్గురు నీటిలో మునిగిపోయి మృతి చెందారు. పోలీసులు నీటి మడుగు నుంచి యువతీ యువకుల మృత దేహాలను బయటకు తీయించి పోస్టుమార్టం చేయించారు.ఈమేరకు పేరేసంద్ర పోలీసు స్టేషనులో కేసు నమోదు చేసుకున్నారు.

## చెన్నపట్టణ తాలూకాలో 109చెరువులను నీటితో నింపాను

### - రైతులకు సాయం చేశాను

### - నాకుమారుడిని గెలిపించాలి కుమారస్వామి

చెన్నపట్టణ (రామనగర జిల్లా ),నవంబర్ 3,ప్రభాతవార్త ప్రతినిధి


చెన్నపట్టణ తాలూకాలో ఆదివారం బిజెపి నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం చేస్తున్న కేంద్రమంత్రి కుమారస్వామి.

చెన్నపట్టణ తాలూకాలోని 109గ్రామాల చెరువులకు తాను గతంలో సిఎం ఉన్నపుడు ఇగ్గలూరు బ్యారేజి నుంచి నీటిని తెప్పించి చెరువులను నింపిన తనకు ఈసారి తన కుమారుడి పేరిట ఓట్లు వేయాలని మాజీ సిఎం కేంద్రమంత్రి కుమారస్వామి కోరారు.ఆయన ఆదివారం చెన్నపట్టణ తాలూకాలోని మాళూరు చక్కెరె గ్రామ పంచాయతీల పరిధిలోని అనేక గ్రామాల్లో బిజెపి నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం జరిపారు.చక్కెరె గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి సిపి.యోగేశ్వర సొంతూరు.ఈ గ్రామంలో ఎన్నికల ప్రచారం జరిపిన కుమారస్వామి కాంగ్రెస్ అభ్యర్థి గతంలో మంత్రిగా కేవలం 19గ్రామాల్లోని చెరువులను నీటితో నింపితే అపరభగీరధుడు అంటున్నారు.అయితే నేను రెండు సార్లు సిఎంగా పనిచేసినపుడు ఈ తాలూకాలోని 109 చెరువులను ఇగ్గలూరు బ్యారేజి నీటితో నింపాను.మరి నన్నేమి అంటారని ఓటర్లను ప్రశ్నించారు.ఈసారి చెన్నపట్టణ విధానసభ ఉప ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి నిఖిల్ కుమారస్వామిని గెలిపిస్తే రామనగర చెన్నపట్టణ ప్రాంతాల మధ్య సుమారు పదివేల మంది యువకులు ఉపాధిని కల్పించే భారీ పరిశ్రమలనుఇక్కడ కు తీసుకువస్తానని హామి ఇచ్చారు.చెన్నపట్టణ తాలూకా యువకులకు ఉద్యోగాలు కల్పించి పరిశ్రమల్లో చోటు కల్పిస్తానని కుమారస్వామి చెప్పారు.గతంలో రెండు సార్లు చెన్నపట్టణ నుంచి గెలిచాను.ఈనియోజకవర్గం జెడిఎస్ పార్టీకు చెందింది.ఈసారి కూడా నిఖిల్ కుమారస్వామి గెలుస్తాడని విశ్వాసం వెలిబుచ్చారు. కుమారస్వామి వెంట శాసనసభ ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్,మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ అశ్వత్థ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శిగ్గావి ఉప ఎన్నికల్లో బిజేపీయేతర ఓటర్లను కూడగట్టేందుకు పథకం పన్నిన మంత్రి సతీష్ జారకిహొళి

శిగ్గావి (హావేరి జిల్లా ),నవంబర్ 3,ప్రభాతవార్త ప్రతినిధి

హావేరి జిల్లా శిగ్గావి విధానసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్‌పఠాణ్‌ను గెలిపించేందుకు బెళగావి ఇంచార్జిమంత్రి సతీశ్ జారకిహొళి అహింద ఓటర్లను కూడగట్టేందుకు లోకల్‌గా మకాం వేసి కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ నియోజకవర్గంలో 31వేల ముస్లిం ఓటర్లు ఉన్నారు.వీరందరిని కాంగ్రెస్‌కు ఓటు వేయించేందుకు కాంగ్రెస్‌పార్టీ మైనారిటీ లీడర్లను నియోజకవర్గంలోనికి దింపింది.ఈ నియోజకవర్గంలోని కురుబ సముదాయం ఓటర్లను ఆకట్టేకునేందుకు ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఇక్కడ ప్రచారం చేయనున్నారు.దళిత ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు దళిత నాయకులు డాక్టర్ హెచ్‌సి.మహదేవప్ప హెచ్‌ఆంజనేయ తదితర నాయకులను రంగంలోనికి దింపింది.ఇక పంచమసాలి లింగాయతుల ఓట్లను కూడగట్టేందుకు మాజీ మంత్రి వినయకులకర్ణి పనిచేస్తున్నారు.ఈ నాలుగు సముదాయాల ఓట్లను రాబట్టుకుంటే శిగ్గావి సీటును కాంగ్రెస్ గెలవటం సులభ తరం అవుతుంది.బిజెపి అభ్యర్థి భరత్ బొమ్మాయి నొణబ లింగాయత సముదాయంకు చెందిన వ్యక్తి.ఈయనకు లింగాయత కులస్తులు ఏమేరకు మద్దతు ఇస్తారో వేచి చూడాలి.లింగాయత ఓటర్లను నమ్ముకుని బరిలోనికి దిగిన భరత్ బొమ్మాయికు చెక్ పెట్టడానికి కాంగ్రెస్ లింగాయత నాయకులు శామనూరు శివశంకరప్ప, ఎస్ఎస్.మల్లికార్జున తదితరులు ఇక్కడ ప్రచారం నిర్వహించేందుకు వచ్చిపోతున్నారు.నియోజకవర్గాన్ని బిజెపి చేతుల్లోంచి బయటకు తీసి కాంగ్రెస్ బావుటాను ఎగరవేసేందుకు కాంగ్రెస్ పార్టీ తనకు అందుబాటులో ఉన్నఅన్ని అస్త్రాలను సంధిస్తోంది.మంత్రి సతీశ్ జారకిహొళి దళిత ఓట్లు చెదిరిపోకుండా ఆయా సముదాయాల నాయకులతో చర్చలు జరుపుతున్నారు.అహింద ఓట్లు కాంగ్రెస్‌కు పోలైతే ఇక్కడ గెలుపు సులభం అవుతుంది.

## వక్ఫ్ ఆస్తుల వివాదం గురించి 4నుంచి విజయపుర జిల్లాకలెక్టర్ ఆఫీసు ముందుయత్నాళ్ నిరవధిక ఆందోళన


బసవనగౌడ పాటిల్ యత్నాళ్

విజయపుర,నవంబర్ 3,ప్రభాతవార్త ప్రతినిధి

కర్ణాటకలో వక్ఫ్ మండలి వివిధ జిల్లాల్లో తన ఆస్తుల సమీకరణ కోసం రైతులకు జారీచేసిన నోటీసులను వెంటనే రద్దు చేసి ఆయా పట్టాభూముల పేపర్లలో రైతుల పేర్లను పునరుద్దరించాలని కోరుతూ విజయపుర బిజెపి ఎంఎల్ఎ మాజీ కేంద్రమంత్రి బసవనగౌడ పాటిల్ యత్నాళ్ నేటి నుంచి విజయపుర జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక అహోరాత్రి ధర్నా అందోళన నిర్వహించనున్నారు. ఈమేరకు ఆదివారం యత్నాళ్ పత్రికాప్రకటన లో తెలిపారు.వక్ఫ్‌మండలి స్వాధీనంలో ఉన్న భూములను రైతులకు పంచేందుకు కేంద్ర సర్కారు వెంటనే వక్ఫ్‌మండళ్లను జాతీకరణ చేయాలని ఇప్పటికే ప్రధానికి లేఖ రాసిన యత్నాళ్ దీనిని సాధించేందుకు ధర్నా ఆందోళన చేపట్టారు.ఈ ఆందోళనలో కేంద్ర రాజ్య బిజెపి నాయకులు మాజీ మంత్రులు, సన్నిహితులు పాల్గొంటారని తెలిపారు.బిజెపిలో యువనాయకుడి పెత్తనాన్ని సహించబోమని చెప్పారు.యువ నాయకుడు సీనియర్లను పట్టించుకోకపోతే మేము కూడా ఆయన్ని పక్కనపెడతామని హెచ్చరించారు.బిజెపిని గతంలో బిబి.శివప్ప వంటి నాయకులు నిర్మించారు.అలాంటి నాయకులను పక్కనపెట్టిన యడ్యూరప్ప బిజెపిలో తానే ఏకఛ్చాత్రాధి పత్యాన్ని నెలకొల్పేందుకు చాలా ప్రయత్నాలు చేశారు.ఇపుడు ఆయన కుమారుడు కూడా అదే దారిలో వెళుతున్నాడు.ఆయనకి పగ్గాలు వేసేందుకు బిజెపి కేంద్ర నాయకులకు మనవి చేశానని యత్నాళ్ చెప్పారు.

## తుమకూరు జిల్లాలో బొలెరో వాహనానికి బైక్ ఢీ

### - మాజీ పంచాయతీ అధ్యక్షుడు మృతి

తుమకూరు,నవంబర్ 3,ప్రభాతవార్త ప్రతినిధి

తుమకూరు జిల్లా మధుగిరి తాలూకా మిడిగేశి ఫిర్కా బేడత్తూరు గ్రామం వద్ద ఆదివారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఒక బోలెరో జీపు మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టడం వలన బైక్ నడుపుతున్న వ్యక్తి మృతి చెందారు.మరో వ్యక్తి గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బేడత్తూరు గ్రామ పంచాయతి మాజీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి (60) గోపాల్ అనే వ్యక్తితో కలసి తన ఊరినుంచి మధుగిరి వైపునకు మోటార్ బైకు పైన వెళుతుండగా బేడత్తూరు క్రాస్ వద్ద ఎదురునుంచి వచ్చిన బొలెరో జీపు వీరిని ఢీకొట్టింది.ఈప్రమాదంలో మాజీ అధ్యక్షుడు అక్కడికక్కడె మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## బెంగళూరు నగరంలో దీపావళి టపాసులు పేలి 49మందికి గాయాలు

బెంగళూరు,నవంబర్ 3,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరులో జరిగిన దీపావళి పండగ టపాసుల పేలుళ్ల వలన 49మందికి గాయాలయ్యాయి.వారిలో 29మంది బాలలకు ఫ్లవర్‌పాట్ టపాసులు పేలి కంటికి గాయాలయ్యాయి.మరో నలుగురు బాలలకు కంటికి శస్త్రచికిత్సలు జరిపినట్లు విక్టోరియా సర్కారు పెద్దాసుపత్రి వైద్యులు ఆదివారం చెప్పారు.టపాసుల పేలుళ్లతో 20మంది యువకులకు కూడా గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.

## ఆ మలుపు ప్రమాదాలకు పిలుపు


తుపల్లి గ్రామ సమీపంలో ప్రమాదాలకు కారణమవుతున్న మలుపు

నంబులపూలకుంట, నవంబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని తుపల్లి గ్రామం వద్ద మలుపులు ఎక్కువగా ఉండడంతో ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగాయి. ఆయా ప్రమాదాల్లో చాలా మంది వికాలంగులుగా మారారు. కదిరి నుంచి మదనపల్లి, బెంగుళూరు వెళ్లాలంటే ఇది సులభమైన మార్గం కావడంతో ఈ ప్రాంతం గుండా రాకపోకలు సాగిస్తుంటారు. అయితే దూర ప్రాంతాల నుంచి వచ్చే లగేజ్ వాహనాలు, కొత్త వాహన దారులు రాత్రి వేళ ఈ మలుపును గుర్తించక పోవడంతో ఈ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయితే రోడ్డు రవాణా శాఖ అధికారులు రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరిగే ఈ మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు కానీ, రాత్రి సమయంలో రెడ్ లైట్స్‌గాని ఏర్పాటు చేయకపోవడంతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని ప్రతి మండల సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధులు కోరుతున్నా రోడ్డు రవాణా శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ఇకనైనా రోడ్డు రవాణా శాఖ అధికారులు స్పందించి తుపల్లి వద్ద ఉన్న మలుపులో రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయం


శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

కార్తీకమాసం పురస్కరించుకుని ఆదివారం తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పరమేశ్వరునికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించి మహామంగళహారతి నిర్వహించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఆదర్శ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాల రోడ్డుకు మోక్షం ఎప్పుడో..?!

ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త


వర్షం వచ్చిన సమయంలో రోడ్డు గుంతల్లో వర్షపునీరు నిల్చొని అధ్వాన్నంగా ఉన్న దృశ్యం

మండల పరిధిలోని చిన్న ముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాలలకు సరైన రోడ్డు సౌకర్యంలేక విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల, కళాశాలకు రాకపోకలు సాగించడానికిగాను గ్రామం నుండి కొండ గుట్టల మధ్యగల ఒకేఒక్క మట్టి రోడ్డుమాత్రమే ఉండటంతో ఆరోడ్డుగుండా ప్రయాణించేసమయంలో ఎప్పుడు ఏంప్రమాదం ముంచుకొస్తుందోనని భయపడాల్సి వస్తోంది. ఇదివరకే విద్యార్థుల కోసం ఆర్టీసీ సంస్థ ఏర్పాటు చేసిన బస్సు ప్రమాదాలకు గురై విద్యార్థులు గాయాలపాలైన ఘటనలు అనేకం ఉన్నారోడ్డునిర్మాణానికి మాత్రం పాలకులు చొరవచూపకపోవడం విమర్శలకుతావిస్తోంది. వివరాల్లోకివెళితే... చిన్నముష్టూరు గ్రామంలో 2013లో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రారంభంకాగా ప్రస్తుతం 508 మంది విద్యార్థులు 6వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యనభ్యశిస్తున్నారు. అక్కడేవున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 2015లో ప్రారంభంకాగా ప్రస్తుతం 51 మంది విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి అత్యాధునిక సదుపాయాలతో భారీ భవనాల సముదాయాలను నిర్మించిన ప్రభుత్వాలు లక్షలు వెచ్చించి రాకపోకలకు రోడ్డు సౌకర్యం కల్పించడానికి దృష్టి కేంద్రీకరించకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సు కొండ గుట్టల మధ్యలోంచి రైతులు పొలాలకు వెళ్లే ఏకైక బండి రస్తా గుండా తిరగాల్సిన దుస్థితి కొనసాగుతోంది. ఇది వరకే ఆర్టీసీ బస్సు అనేక మార్లు ప్రమాదాలకు గురై విద్యార్థులు గాయపడిన ఘటనలు ఉండగా రోడ్డును ఏర్పాటు చేయాలన్న ఆలోచనను పాలకులు, అధికారులు చేయకపోవడం దారుణమని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం కింద ఆదర్శ పాఠశాలకు రెండు విడతల్లో కోటీ రూపాయలకు పైగానే నిధులు వెచ్చించి ఆధునికీరణ పనులు నిర్వహించినా రోడ్డు ఏర్పాటు చేయడంపై మాత్రం దృష్టి కేంద్రీకరించలేదు. సాధారణ రోజుల్లోనే ఈ మట్టి రోడ్డు గుండా రాకపోకలు సాగించడం ప్రహసనంగా మారుతుండగా ఇక వర్షాలు వస్తే మట్టిరోడ్డులోని గుంతల్లో వర్షపు నీరు నిలబడి ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. కేవలం ఆదర్శ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాలకు రోడ్డు సౌకర్యం లేదన్న ఒకేఒక్క కారణంతోనే తల్లిదండ్రులు తమ పిల్లను పాఠశాల, కళాశాలకు పంపడంలేదని తద్వారా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోతోందని తెలుస్తోంది. రోడ్డు సౌకర్యం కోసం విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు గడిచిన 10 సంవత్సరాల కాలంగా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు, బంద్‌లు నిర్వహించినా, మండలస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు జరిగే గ్రీవెన్స్‌లో విన్నవించినా, ప్రజా ప్రతినిధులు, జిల్లా రాష్ట్రస్థాయి అధికారులకు విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టాలను వివరించినా ఏఒక్కరు కూడా స్పందించలేదని చెప్పాలి. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్అండ్‌బీ రహదారుల మరమ్మతులకు 860 కోట్ల రూపాయలు వెచ్చిస్తుండగా అధ్వాన్నంగా ఉన్న కాలినడకన ప్రయాణమే నరకంగా మారిన ఈ రోడ్డును బాగు చేయడానికి దృష్టి కేంద్రీకరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సందా రాఘవ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

ధర్మవరం రూరల్, నవంబర్ 3 ప్రభాతవార్త


సంధా రాఘవ బ్రదర్స్

పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 6న ధర్మవరం చేనేత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సంధా రాఘవ బ్రదర్స్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దర్శించి వారు మాట్లాడుతూ.. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలైన వారికి మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 50 వేల రూపాయలు, మూడవ బహుమతి 20 వేల రూపాయలు, నాలుగవ బహుమతి పదివేల రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు చందు, జనార్ధన్, పురుషోత్తం, శశాంక్, చౌదయ్య, విశ్వనాథ్, మూర్తిలు కార్యనిర్వాహకులుగా వ్యవహరిస్తారని ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు అన్న సాయినాథ్ సెల్ నెంబర్ 9700653520కు గానీ, భరత్‌కుమార్ 733771475, ఫయాజ్ 7780595596 సంప్రదించవచ్చునని తెలిపారు. ఉత్సవ వంతులైన క్రికెట్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గుడిబండ విద్యార్థులు


పోటీలను నిరవహిస్తున్న దృశ్యం

గుడిబండ, నవంబర్ 3 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలలో గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గోవిందప్ప తెలిపారు. అండర్-17 విభాగంలో పిఆర్ విజయ్, పి.భానుప్రసాద్, అండర్-14 విభాగంలో ఆర్.గురుచరణ్, హెచ్.దర్శన్ ఎంపికయ్యారు. వీరికి శిక్షణ నిచ్చిన పిడి సాయికృష్ణ, పిఇటి అజారుద్దీన్‌లను ఉపాధ్యాయులు, ఎస్ఎంఎస్ కమిటీ సభ్యులు తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## వివిధ శుభ కార్యాలయాలకు హాజరైన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు


వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

అగళి, నవంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉ పాధ్యక్షులు, మడకశిర తెలుగుదేశ ంపార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆదివారం వివిధ శుభ కార్యాలయాలకు హాజరయ్యారు. అగళి ఆర్‌కె కళ్యాణమంటపంలో జరిగిన బంద్రేబపల్లి, గ్యారగొండనపల్లి వారి వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. బొమ్మాసనపల్లి, వెంకటేశ్వర కళ్యాణ మంటపానికి హాజరై కరిదాసనపల్లి గ్రామానికి చెందిన రెడ్డివారి వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. అదే విధంగా ముత్తేపల్లి, శిర, మడకశిర గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలతోపాటు గృహ ప్రవేశాలకు హాజరై ఆశీర్వదించారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వామి, రామకృష్ణ, ఉమామహేష్, తిమ్మరాజు, రొళ్ల కన్వీనర్ రెడ్డి తదితరులు వీరి వెంట ఉన్నారు.

## మృతదేహానికి నివాళులర్పించిన ఎంఆర్‌పీఎస్ నాయకులు

### - కుటుంబ సభ్యులకు పరామర్శ


అంజి మృతదేహంవద్ద నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త

శనివారం రాత్రి ఉరవకొండ శివార్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజు తమ్ముడి కుమారుడు అంజి మృతదేహానికి ఎంఆర్‌పీఎస్ నాయకులు నివాళులర్పించారు. ఆదివారం ఉదయం ఉరవకొండకు వచ్చిన ఎంఆర్‌పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి హెచ్.అక్కులప్ప, ప్రధాన కార్యదర్శి పాడిమి సుంకన్న మృతుడి ఇంటికి వెళ్లి అంజి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి తల్లిదండ్రులు కేశవరాజ్, మహేశ్వరిలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి రాయంపల్లి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వెలిగొండ, ఓబన్న, తాలుకా గౌరవాధ్యక్షుడు మీనుగ గంగాధర్, అధ్యక్షులు చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షులు శివప్ప తదితరులు ఉన్నారు.

## గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న రొళ్ల జడ్పిటిసి

గుడిబండ, నవంబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని హిరేతుర్పి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త గిరీష్ గృహప్రవేశం కార్యక్రమానికి రొళ్ల మండలం జడ్పిటిసి అనంతరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరీష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా సమన్వయ కర్త ఈరలక్కప్ప, మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్, స్థానిక సర్పంచు గౌరమ్మ తనయుడు శివన్న, బోరన్న, బోజేగౌడ్, నాగేష్, జమ్మలబండ ఈరన్న, చౌడప్ప పాల్గొన్నారు.


గహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరాజు

## అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్క యువత కృషి చేయాలి

- నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలపై అవగాహన




విజిలెన్స్ వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మై భారత్, నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, ప్రగతి పథం యూత్ అసోషియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ యువ కేంద్రం సమావేశ మందిరంలో విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకుని యువతకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ నాయకులు సతీష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత, నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధి బిసాటి భరత్, సెంట్రల్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ డాక్టర్ ఓ.ప్రణతి, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ గురుగు బాలాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాని న్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ.. అవినీతి రహిత సమాజం కోసం ప్రతి యువత కృషి చేయాలని నేటి యువత ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో ఉద్యోగులుగా స్థిరపడ్డారు. కావున అవినీతిపై పోరాడి అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువ కార్యకర్త జి.నందిత ప్రగతి పథం యూత్ అసోషియేషన్ కార్యదర్శి వై.పవన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు ప్రసిల్లా, వై.దేవహర్ష ఎరిస్వామి, కార్తిక్, అభిలాష్, యువతి యువకులు పాల్గొన్నారు.

## భక్తులు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోండి

**పామిడి, నవంబర్ 3 ప్రభాతవార్త**



భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అర్చకులతో మాట్లాడుతున్న ఆర్ఆర్ రమేష్

కార్తీక మాసంలో శ్రీభోగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్న నేపథ్యంలో వారికి సౌకర్యాలను కల్పించటానికి చర్యలు తీసుకోవాలని టిడిపి సమన్వయకర్త ఆర్.ఆర్.రమేష్ దేవాలయ అర్చకులకు సూచించారు. పట్టణంలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయాన్ని ఆదివారం సందర్శించిన టిడిపి సమన్వయకర్త ఆర్.ఆర్.రమేష్ అర్చకులతో సమావేశమై పరిసరాల పరిశుభ్రత భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. హిందువుల పవిత్రమైన కార్తిక మాసంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీభోగేశ్వరస్వామి దేవాలయంలో శ్రీభోగేశ్వరస్వామి మూల విరాట్‌ను దర్శించుకునేంఉదకు తరలివచ్చే భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలను కల్పించడానికి చర్యలు చేపట్టాలని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశించినట్లు ఆర్ఆర్.రమేష్ వెల్లడించారు. అనంతరం వడ్డే వీధిలో జరుగుతున్న రోడ్డు పనులను టిడిపి సమన్వయకర్త ఆర్.ఆర్.రమేష్ పరిశీలించారు.

## అర్థరాత్రి రోడ్డు మరమ్మత్తు పనులతో కొనసాగిన వాహనాల రాకపోకలు

- ఎమ్మెల్యే జయరాంకు ప్రజల కృతజ్ఞతలు



అర్ధరాత్రి జేసిబిలతో రోడ్డు మరమ్మత్తు పనులను చేయిస్తున్న దృశ్యం

**పామిడి, నవంబర్ 3 ప్రభాతవార్త**

పామిడి నుంచి కొండాపురం మీదుగా గుంతకల్లుకు వెళ్లే రహదారిలో దేవరపల్లి సమీపాన కొవ్వెలదిన్నె ఆంజినేయస్వామి ముఖద్వారం వద్ద క ల్వర్టు ధ్వంసమైన ఆర్టిసి బస్సులు ఇతర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పామిడి-గుంతకల్లు మధ్యనున్న గ్రామాల ప్రజలు ఆయాపట్టణాలకు ఆ రహదారి గుండా రాకపోకలు కొనసాగించలేక ఇబ్బందులకు గురయ్యారు. కొవేలదిన్నె ఆంజినేయస్వామి ము ఖద్వారం వద్ద కల్వర్టు ధ్వంసమైన విషయాన్ని తెలుసుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులను చేయించాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. అర్థరాత్రి ఆర్ అండ్ బి శాఖ అధికారులు ధ్వంసమైన కల్వర్టును పరిశీలించి జేసిబిలతో రోడ్డు మరమ్మత్తు పనులను చేయించి వాహనాల రాకపోకలను పునరుద్దరించడంతో హర్షం వ్యక్తం చేసిన ప్రజలు ఇబ్బందులపై తక్షణం స్పందించి సమస్యను పరిష్కరించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటర్నల్ బ్యాడ్మింటన్ షటిల్ టోర్నమెంట్ ప్రారంభం




మాజీ మేయర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం అసోషియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నల్ బ్యాడ్మింటన్ షటిల్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం మాజీ మేయర్ మదమంచి స్వరూప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ఉల్లాసంతోపాటు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి అని ఆరోగ్యమే మహాభాగ్యమని, పోటీలలో గెలుపు ఓటములు సహజమని సమానంగా తీసుకోవాలని తెలియజేశారు. కాంట్రాక్టర్ గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముున్ముందు నిర్వహించే పోటీలకు తనవంతు సహాయ సహకరాలు అందిస్తామన్నారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సంతన్ ఉపాధ్యాయులు ఓన్నూరప్ప, గెలుపొందగా, రెండవ స్థానంలో రైపర్ రవీంద్రారెడ్డి కాంట్రాక్టర్ హనుమంతరెడ్డి నిలువగా, మ ఊడో స్థానంలో కాంట్రాక్టర్ ధనుంజయనాయుడు ఎలక్ట్రికల్ రమణ నిలిచారు. వీరితోపాటు శనివారం పిల్లలకు నిర్వహించినటువంటి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కరుణాకర్ రెడ్డి స్పానర్స ర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఇండోర్ స్టేడియం అధ్యక్షులు ఎన్‌వైకె.శ్రీనివాస్, సెక్రెటరీ డాక్టర్ సుబ్బారావు, కోశాధికారి రామాంజినేయులు, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, రామకృష్ణారెడ్డి, నరేంద్ర, జాయింట్ సెక్రెటరీబాబు, నరసప్ప, టీచర్ శీనా, ధనుంజయనాయుడు సెటిల్ బ్యాడ్మింటన్ కోచ్ నరేష్ పాల్గొని తనవంతు సహకారం అందించారు.

## 4 ఇసుక టిప్పర్లు సీజ్

**పెద్దపప్పూరు, నవంబర్ 3 ప్రభాతవార్త**

మండలంలోని పెన్నానది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 టిప్పర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ గౌస్‌బాష తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి నాలుగు ఇసుక టిప్పర్లను సీజ్ చేసి డ్రైవర్లతో పాటు టిప్పర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కామ్రేడ్ సాయిబాబా అమరత్వాన్ని ఎత్తిపాడుదాం

- ప్రజాస్వామిక వాదులపై అక్రమ అరెస్టులను వ్యతిరేకిద్దాం




మాట్లాడుతున్న వక్తలు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

సాయిబాబా సంస్మరణ సభను అనంతపురం టౌన్‌లో కృష్ణ కళామందిరం నుంచి ఎన్జీ హోం వరకు సాయిబాబా అమరహే అనే నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్జీ హోంలో సభ నిర్వహించారు.

ఈ సభకు కెవిఎన్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు సభా అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్‌కుమార్ మానవ హక్కుల వేదిక రెండు రాష్ట్రాల సమన్వయకర్త చంద్రశేఖర్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అమలాపురం అనే గ్రామంలో 1967 జులై 24న జన్మించిన ప్రొఫెసర్ సాయిబాబా తన ఐదోఏటనే పోలియోతో రెండు కాళ్లు పోగొట్టుకున్నాడు. తల్లి సహాయంతో అంగవైకళ్యాన్ని, కుటుంబ ఆర్థిక వ్యవస్థను అధిగమిస్తూ అత్యంత ప్రతిభావంతుడుగా ఎదిగాడు. తన 28 ఏట హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశించి విద్యార్థిగా ఉద్యమాల ప్రభావంతో ప్రజా జీవితాలలో తొగి చూశాడు. ఆదివాసీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా చనిపోయేంతవరకు చివరి వరకు అలుపెరుగని ప్రచారం చేశారన్నారు.

2014లో ఆదివాసులతోపాటు సాయిబాబా లాంటి వ్యక్తులపై ఊపాలాంటి క్రూర చట్టాలను బనాయించారన్నారు. ప్రజా వ్యతిరేక ఉద్యమానికి పోరాటమే సాయిబాబాకు నిజమైన నివాళులని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ జిల్లా సహాయ కార్యదర్శి జి.సి.ప్రకాష్, సిఎల్‌సి జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి నాగరాజు, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర, అరుణోదయ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిళు భూషణ చంద్రప్ప, పట్టణ పేదల సంఘం అధ్యక్షుడు వీరనారప్ప, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు యేసు రత్నం, ఎఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన్న, ఎస్సీ అండ్ ఎస్‌టి జెఎసి అధ్యక్షుడు హరి, సామాజిక న్యాయ ఉద్యమ వేదిక అధ్యక్షులు దాసరి ఆదినారాయణ, మహిళా సంఘాల సభ్యులు, వివిధ ప్రజా ఉద్యమాల కార్యకర్తలు కళాకారులు పాల్గొన్నారు.

## యస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

- బయకాటి బెనర్జీ ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు




మాట్లాడుతున్న ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బయకాటి బెనర్జీ

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ విద్యార్థి సహాఖ్య (ఎఫ్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీ మాదిగ జిల్లాల పర్యటనలో భాగంగా ఆదివారం నాడు అనంతపురం జిల్లా యస్‌కె యూనివర్సిటీలో యంఈఎఫ్ జాతీయ నాయకులు సాకే అమర్‌నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్ కార్యనిర్వహక ఏర్పాటు చేసిని సమావేశంలో నవంబర్ 16న మందకృష్ణ మాదిగ అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో మాదిగల ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న సందర్భంగా సభను విజయవంతం చేయడానికి అలాగే మాదిగ విద్యార్థులను చైతన్య వంతం చేసి వర్గీకరణ వెంటనే అమలు చేసుకోవడానికి ఎంఎస్ఎఫ్ నిర్వహిస్తున్న సమావేశానికి సభాధ్యక్షులు వై.మంజునాథ్ ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మంజు ఎస్కేయూ స్కాలర్స్ ఆరుణ్, అంజి, రాజు, జగన్నాథ్, ప్రకాష్, నూతన విద్యార్థులు, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు డాక్టర్ సామ్రాట్ కెబి.మధు, ఎంఎస్‌పి నాయకులు కదిరప్ప, ఎమ్మార్పిఎస్ నాయకులు ఓబులేసు, చంద్ర, ఆదినారాయణ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరులోపు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

**అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

ఏపిఎస్ఆర్టిసిలో పనిచేసి పదవీవిరమణ పొందిన ఉద్యోగులు 2025 సంవత్సరానికి గాను పిఎఫ్ఎస్ఆర్‌బిసి పెన్షన్ అందుకోవడానికి ఈ నెలాఖరులోపు ఉద్యోగి జీవించి ఉన్నట్లుగా లైవ్ సర్టిఫికెట్లను సంబంధిత ప్రధాన కార్యాలయానికి పంపాలని ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల యూనియన్ జిల్లా ప్రచార కార్యదర్శి రామిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఉద్యోగులు అవసరమైన లైఫ్ సర్టిఫికెట్‌లో డిపో మేనేజర్లతో సంతకాలు చేయించి నేరుగా కానీ లేదా సంఘం ద్వారా గానీ సంబంధిత కార్యాలయాలకు పంపవచ్చని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9985431084కు సంప్రదించాలని ఆయన సూచించారు.

## భానుప్రకాష్‌రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు




భానుప్రకాష్‌రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పాలకమండలి సభ్యునిగా ఎన్నికైన బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డిని తాడిపత్రికి చెందిన బిజెపి నాయకులు తిరుపతి పట్టణంలో కలిసి ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. భగవంతుని సేవలో మరొకసారి భానుప్రకాష్‌రెడ్డికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. భానుప్రకాష్‌రెడ్డిని కలిసిన వారిలో తాడిపత్రి బిజెపి నాయకులు యువమోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గజ్జల పృథ్వీనాథ్‌రెడ్డి, బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్, బిజెపి పట్టణాధ్యక్షులు కృష్ణమోహన్‌రాజు, గొలుసు విశ్వనాథ్‌రెడ్డి, ద్వారకానాథ్‌రెడ్డి, బాలకృష్ణలు వున్నారు.

## జిల్లా సంస్థాగత నిర్మాణ కార్యశాల కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా సంస్థాగత నిర్మాణ కార్యశాల కార్యక్రమంలో తాడిపత్రి బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మిట్ట పార్థసారథి, బిజెపి తాడిపత్రి పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు, ఓబిసి మోర్చా జిల్లా నాయకులు చెన్నా రంగనాయకులు, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకంబగిరి, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చుకోట శివయ్య పాల్గొన్నారు.

## అనంత ప్రీమియర్ లీగ్‌లో సత్తా చాటిన తాడిపత్రి జట్టు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**




సత్తా చాటిన చిన్నారులు

తాడిపత్రిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో గత మూడు రోజులుగా ఆర్డీటి ఆధ్వర్యంలో అండర్-12 మిక్స్‌జెండర్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం తాడిపత్రి, గుంతకల్లు, అనంతపురం తపోవనం జట్లు తలపడ్డాయి. రెండు మ్యాచ్‌లో తాడిపత్రి జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. గుంతకల్లు జట్టుపై 140 పరుగులు, తపోవనం జట్టుపై 128 పరుగులు సాధించింది. అయితే ఆ రెండు జట్లు తాడిపత్రి జట్టుపై ఏ దశలోను పోటీ ఇవ్వలేకపోయాయి. రెండు జట్లపై తాడిపత్రి జట్టు దాదాపు 60 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఉదయం జరిగిన మ్యాచ్‌లో అఫ్రిన్‌తాజ్ 70 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచింది. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో కార్తీక్ 78 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. చిన్న వయసులోనే తమ జట్టును విజయతీరాలకు చేర్చిన యువ కిషోరాలను జిల్లాలోని ఆర్డీటి సబ్‌సెంటర్ కోచ్ భార్గవ్, సీనియర్ కోచ్ సాధిక్‌వలి, ఏటిఎల్ లలితలు అభినందించారు.

## శ్రీఅశ్వత్థంలో కార్తీక మాసం పూజలు

**పెద్దపప్పూరు, నవంబర్ 3 ప్రభాతవార్త**



శ్రీఅశ్వత్థనారాయణస్వామిని అలంకరించిన దృశ్యం

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థ నారాయణ స్వామి, శ్రీచక్రభీమలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఉదయం శ్రీఅశ్వత్థ నారాయణ స్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీచక్రభీమ లింగేశ్వర స్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళహారతి నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## సజావుగా సాగిన ఫర్టిలైజర్స్ డీలర్ల అసోసియేషన్ ఎన్నిక



నూతన కార్యవర్గసభ్యులను సన్మానిస్తున్న డీలర్ల అసోసియేషన్ నాయకులు




అసోసియేషన్ ఎన్నికలకు హాజరైన డీలర్లు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

చుట్టూ పోలీసుల పహారా నడుమ నాయకుల ఫోటోలతో కూడిన స్లిప్పులు సీక్రెట్ బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్లు ఇదంతా చూస్తుంటే సాధారణ ఎన్నికల పరిస్థితులు గుర్తొస్తాయి తీరా అక్కడ జరిగే తంతు ఏంటంటే అనంతపురం ఉమ్మడి జిల్లాలో వున్న పురుగు మందులు, ఎరువుల విత్తన డీలర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా జరిగాయి. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అశోక్‌ఆనందరెడ్డి ఆధ్వర్యంలో శనివారం అనంతపురం నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో వున్న రజాక్ ఫంక్షన్‌హాల్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లా వున్న ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్లు హాజరై ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి స్థానాలకు ఎన్నికలు నర్విహించగా అధ్యక్షుని స్థానానికి చింతల వెంకటేశ్వర్లు, పార్థసారధి, ప్రధాన కార్యదర్శి పోస్టుకు భాస్కర్‌రెడ్డి, సిరుగుప్ప వెంకటేశ్వర్లు, కోశాధికారి స్థానానికి రమేష్ రంగయ్య, వెంకటేష్‌బాబులు నామినేషన్లు వేయగా మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ సాగింది. అనంతరం 3 గంటల నుండి 4 గంటల వరకు కౌంటింగ్ నిర్వహించి అధ్యక్షుని స్థానానికి చింతల వెంకటేశ్వరు 629 ఓట్లతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా భాస్కర్‌రెడ్డి ఎంపికయ్యారు. కోశాధికారిగా రమేష్‌రంగయ్య ఎంపికయ్యారు.

అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. ఈ నూతన కార్యవర్గం 2027 వరకు పదవిలో వుంటుందన్నారు. జిల్లా కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా గంగాధర్, సికె రవి, కార్యదర్శులుగా అమర్నాథ్‌రెడ్డి, ముజాద్‌ఖాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి డీలర్లు పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. అధ్యక్షులు చింతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లాలోని డీలర్లు తన విజయానికి కృషి చేశారని వారి సమస్యల పరిష్కారానికి అధికారులతో సంప్రదించి వాటిని తీర్చడానికి తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామి ఇచ్చారు. అనంతరం కార్యదర్శి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ డీలర్ల సమస్యలపై ఆర్ధరాత్రి సంప్రదించినా తాను అందుబాటులో వుంటానని తన మీద నమ్మకంతో తననను ఈ పదవికి ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు.

## జాతీయ ఉత్తమ సేవా అవార్డు అందుకున్న విజయసాయికుమార్




అవార్డు అందుకుంటున్న విజయసాయికుమార్

**అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

అనంతపురం నగరానికి చెందిన సాయిట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు విజయసాయికుమార్ ఆరిగపూడి పూర్ణచంద్రరావు ఫౌండేషన్ వారు అందించే జాతీయ ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ అవార్డును విజయసాయికుమార్‌కు అందచేశారు. ఉత్తమ సేవా అవార్డు అందుకున్న విజయసాయికుమార్‌ను నగర ప్రముఖులు, రాజకీయనాయకులు, సేవాసంస్థలు అభినందించాయి.

## జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో టిడిపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, నవంబర్ 3, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలే శిరోదార్యంగా, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పిలుపు మేరకు నాయకులు జోరుగా సభ్యత్వ నమోదు చేయిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంకాలం డబురువారిపల్లి పంచాయితీ దిగువపల్లిలో బీసి సెల్ రా ష్ట్ర కార్యదర్శి జెరిపిటి అంజినప్ప ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ప్రజలు, కార్యకర్తలకు అన్‌లైన్ ప్రక్రియ ద్వారా సభ్యత్వం నమోదు చేయించారు. సభ్యత్వం తీసుకున్న వ్యక్తి మరణిస్తే రూ 5 లక్షల వరకూ ప్రమాద బీమా వర్తిస్తుందని నాయకులు ప్రజలకు వివరించారు. దేశంలో ఏ పార్టీ కూడా ఇలాంటి పథకం ప్రవేశపెట్టలేదని అధినేత చంద్రబాబు నాయుడు టిడిపి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో బీమా పరిహారాన్ని రూ 5 లక్షలు పెంచారన్నారు. అంతే కాకుండా పార్టీలో ఎలాంటి పదువులు కావాలన్నా సభ్యత్వం ప్రమాణికం అన్నారు. రూ 100 చెల్లిస్తే రూ 5 లక్షల పరిహారం ఏ బీమా కంపెనీ కూడా చెల్లించదని ఇది ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తకే దక్కుతుందన్నారు. సత్యసాయి జిల్లాలోనే అత్యధికంగా సభ్యత్వం నమోదు చేయించి పుట్టపర్తి నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలుపుతామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ రాకేష్, నాయకులు జెరిపిటి ప్రసాద్, వెంకటనారాయణ, జయప్ప, శ్రీనివాసులు, శివ, లక్ష్మీపతి, రమణ, కిష్టప్ప, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బాలునికి క్యాన్సర్

- పేద దళిత కుటుంబానికి శాపం
- ఆందోళనకరంగా బాలుని ఆరోగ్య పరిస్థితి
- చికిత్స కోసం మానవతావాదులే దిక్కు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**



రక్తం కారుతున్న దృశ్యం

పాపం అసలే పేదరికంతో మగ్గుతున్న దళిత కుటుంబం. ఆ కుటుంబంలో ఎంతో ముద్దుగా పెంచుకుంటున్న రెబెల్ కుమార్ అనే పదేళ్ల బాలుడు. ఉన్న ఒకే ఒక కుమారునిపై ఎనలేని ఆశలు పెంచుకుని తల్లిదండ్రులు ఇంతకాలం మురిసిపోయారు. అయితే విధి వక్రీకరించి వారి జీవితాలను వెక్కిరించింది. ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపే ఆ పదేళ్ల బాలునికి క్యాన్సర్ సోకి విలవిల్లాడిపోతున్నాడు. పిల్లవాడి అనారోగ్యంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. వివరాలు ఇలా వున్నాయి. తాడిపత్రి మండలం బోడాయిపల్లి గ్రామానికి చెందిన రెబల్‌కుమార్ బ్లెడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. అనారోగ్యంతో మంచాన పడిన బాలున్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఎన్నాళ్లు అయినా బాలుడు కోలుకోకపోవడంతో డాక్టర్లు రకరకాల వైద్యపరీక్షలు చేయించారు. ఈ పరీక్షల్లో బాలునికి రక్తక్యాన్సర్ వున్నట్లు డాక్టర్లు గుర్తించారు. కాగా తక్షణం బాలున్ని కర్నూల్‌లోని విశ్వభారతి ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. దళిత కుటుంబానికి చెందిన తండ్రి శంభుగాల మహేంద్రబాబు, తల్లి నాగేశ్వరి పేదరికంతో మగ్గిపోతున్నారు. కుమారునికి ఖరీదైన వైద్యం అవసరం కాగా వారు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. కుటుంబపోషణ భారంగా వున్న వీరికి మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు కుమారుని చికిత్స భారంగా మారింది. మానవతావాదులు స్పందించి ఏదైనా ఆర్థిక సహాయం అందచేయని పక్షంలో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారడం తథ్యం. ఇప్పటికైనా దాతలు మానవత్వంతో స్పందించి 6305132337, 7337391669కు సహాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.